ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

గురువారం | 20 జూన్, 2024 | పేజీలు : 04


# మేయర్ పదవిని అనర్హతగా ప్రకటించాలి



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** గ్రేటర్ వరంగల్ నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే బడ్జెట్ సమావేశం మేయర్ గుండు సుధారాణికి అర్హత లేనందున ఆమె మేయర్, కార్పొరేటర్ పదవిని రద్దుచేయాలని వరంగల్ తూర్పు, పశ్చిమ బీఆర్ఎస్ కార్పోరేటర్లు డిమాండ్ చేస్తూ హన్మకొండ కలెక్టర్, నగర పాలక సంస్థ కమిషనర్‌కు బుధవారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మేయర్‌గా ఎన్నికైన గుండు సుధారాణి బీఆర్ఎస్ నుంచి కార్పోరేటర్‌గా గెలిచి మేయర్‌గా ఎన్నికయ్యారని, అనంతరం ఆమె కాంగ్రెస్‌లో చేరారన్నారు. స్థానిక సంస్థల పార్టీ ఫిరాయింపు చట్టం ప్రకారం ఆమె కార్పొరేటర్ సభ్యత్వాన్ని రద్దుచేయాలన్నారు. దీనివల్ల ఆమె రేపటి బడ్జెట్ సమావేశం నిర్వహించే అర్హత కోల్పోయినట్లు తెలిపారు. ఈ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించాలన్నారు. మొదటగా కౌన్సిల్ సమావేశం నిర్వహించాలని, అనంతరం బడ్జెట్ సమావేశం నిర్వహించాలని తరువాయి 3లో

# నులిపురుగులను నిర్మూలిద్దాం... పిల్లల ఆరోగ్యాన్ని కాపాడుకుందాం




## జిల్లా కలెక్టర్ మనుచౌదరి

**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి :** నులిపురుగులను నిర్మూలిద్దాం.. పిల్లల ఆరోగ్యాన్ని కాపాడుకుందామని జిల్లా కలెక్టర్ మనుచౌదరి అన్నారు. గురువారం జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లాలో అర్హులైన పిల్లలు ఒక సంవత్సరం నుండి 19 ఏండ్ల వరకు 2.38.559 పిల్లలకు ఈనెల జూన్ 20న అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, అంగన్ వాడి కేంద్రాల్లో అల్బెండజోల్ మాత్రలు పిల్లలకుస్వయంగా సిబ్బంది వేయటం జరుగుతుందన్నారు. ఈ మాత్రలతో ఏ లాంటి దుష్ప్రభావాలు కలుగవన్నారు. జూన్ 20న హాజరుకాని పిల్లలకు మాప్ ఆప్ డే జూన్ 27న ఆరోగ్య సిబ్బందిచే పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని పిల్లల తల్లిదండ్రులు ఉపయోగించుకొని పిల్లల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని విజయవంతం చేసేందుకు విద్యాశాఖ, జిల్లా సంక్షేమ శాఖ అధికారులతో పాటు అన్ని శాఖలు సమన్వయంతో పాల్గొని అర్హులైన పిల్లలందరకి పంపిణి జరిగే విధంగా చూడాలని ఆదేశించారు. అదనపు జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్ మాట్లాడుతూ ప్రతిపాఠశాల, అంగన్‌వాడి సెంటర్, ప్రతి కాలేజీలో ఒకరు విధిగా అల్బెండజోల్ మాత్రలు అందించేవిధంగా ప్రణాళిక చేసుకోవాలన్నారు. గ్రామ స్థాయిలో, పట్టణ స్థాయిలో చాటింపు వేయటంతో ప్రజలందరికి నులిపురుగుల నిర్మూళన దినోత్సవంపై విస్తృత ప్రచారం చేయాలని ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ నులిపురుగుల నిర్మూళన కార్యాక్రమానికి అన్ని రకాలుగా వైద్య ఆరోగ్య శాఖ సిద్ధంగా ఉందన్నారు. క్షేత్ర స్థాయిలో సిబ్బందికి ట్రైనింగ్ నిర్వహించటం జరుగుతుందన్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సాయి కిరణ్, డాక్టర్ కిషోర్, డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ శ్రీనివాస్ , రజని, శ్రీదేవి , వినోద్ బాబ్జి తదితరులు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డలకు అండగా ప్రభుత్వం



## చెక్కుల పంపిణీ చేసిన మంత్రి కొండ సురేఖ, ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

**ప్రజాపక్షం/నర్సాపూర్ :** కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం పేదలకు వరం లాంటిదని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖలు అన్నారు. నర్సాపూర్ పట్టణంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డిలు మాట్లాడుతూ ఏజెంట్ ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి వరం లాంటిదని వారు అన్నారు. ఆడపిల్లల వివాహం ఇకపై కుటుంబానికి భారం కాకూడదని ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి పథకం షాదీ ముబారక్ పథకం గొప్ప పథకం అని అమలు చేసిందని అన్నారు. కలెక్టర్ రాహుల్ రాజ్ . అతను కలెక్టర్ వెం కటేశ్వర్లు తాసిల్దార్ కమలాద్రి మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ మున్సిపల్ వైస్ చైర్మన్ నయీముద్దీన్. జిల్లా కోఆప్షన్ నెంబర్ మన్సూర్. మన్సూర్ జెడ్పిటిసి.భాబ్యనాయక్.ఎం పీపీ జ్యోతి సురేష్ నాయక్ వివిధ పార్టీల నాయకులు ఆవు ల రాజిరెడ్డి ఆంజనేయులు గౌడ్ చంద్రం గౌడ్ సువాసిన్ రెడ్డి కర్ణాకర్ రెడ్డి నవీన్ గుప్తా రమణ గౌడ్ రవీందర్ రెడ్డి తదితరులున్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాల పనులను వేగవంతం చేయాలి



## జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి

**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి :** అమ్మ ఆదర్శ పాఠశాలలో కమిటిల ఆధ్వర్యంలో నిర్వహించే పనులను వేగవంతం చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి అన్నారు. బుధవారం వరంగల్ నగరంలోని జీహెచ్ఎస్ శివనగర్, జడీహెచ్ఎస్ లక్ష్మీ పూర్ పాఠశాలలను బుధవారం కలెక్టర్ ఆకస్మీకంగా తనిఖీ చేశారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులను వేగవంతం చేయాలని కోరారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధి కమి టీ ఆధ్వర్యంలో చేపట్టే పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అనంతరం అభ్యసిస్తున్న విద్య గురించి విద్యార్థులతో కలిసి మచ్చటించారు.

### జిల్లా జడ్జి నిర్మాల గీతాంబను మర్యాదపూర్వకంగా కలిసి కలెక్టర్



వరంగల్ జిల్లా ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ అండ్ సెషన్స్ జడ్జీ బివి నిర్మలా గీతాంబను కూడా కాంప్లెక్స్‌లో మర్యాదపూర్వకంగా వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారద దేవి కలిసి పూలమొక్కను అందించారు. ఈసందర్భంగా జడ్జీ నిర్మలా గీతాంబ జిల్లాకలెక్టర్ సత్య శారద దేవికి శుభాకాంక్షలు తెలిపారు.

# ఫుడ్ సెఫ్టీపై నిర్లక్ష్యం వద్దు

## కల్తీ చేస్తే కఠిన చర్యలు తప్పవు
## ఫుడ్ ఇన్స్పెక్టర్ ధర్మేందర్



**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి :** సంగారెడ్డి పట్టణంలోని ఫైన్ బావార్చి హోటల్స్ స్నాక్స్‌కింగ్ లను ఫుడ్ ఇన్స్పెక్టర్ ధర్మేందర్ బృందం బుధవారం ఆకిస్మిక తనిఖీలు నిర్వహించారు. నాసిరకం ఆహార పదార్థలను తారీకు ముగిసిన ఆహార పదార్థాలను ప్రజలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హోటళ్లు రెస్టారెంట్లు బేకరీలు ఇతర ఆహార వ్యాపారులను హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆదేశాల మేరకు ,ప్రభుత్వ నిబంధనల మేరకు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ తనిఖీలో సంగారెడ్డి ఫైన్ బావర్చి రెస్టారెంట్‌లో తనిఖీలు నిర్వహించగా ఫుడ్ లైసెన్స్ ప్రదర్శించబడలేదు. కిచిన్ ఫ్లోర్ అపరిశుభ్రంగా టైల్స్ లేకుండా అంటుకుని జిగటగా ఉంటుందన్నారు. ఫైన్ బావర్చి హోటల్‌లో రూ. 8320 విలువ గల లేబుల్ లేని మిల్క్ పార్ట్ బన్ రౌండ్ బన్ బిస్కెట్లు రస్క్ స్వాధీనం చేసుకున్నారు. స్నాక్ కింగ్ కరాచీ బకరీలో తనిఖీలు నిర్వహించగా కౌంటర్ వద్ద లైసెన్స్ ప్రదర్శించబడలేదని, సుమారు 2 కిలోల లేబుల్ లేని తరిగిన చీజ్ రిఫ్రిజిరేటర్‌లో గుర్తించడం జరిగింది. గడువు ముగిసిన బటన్ మాష్రూమ్ మాలా స్టీబెర్రీ లను గుర్తించడం జరిగింది. తిలక్ ఖార మేత తిలక్ కార్‌సోదా యొక్క ఇన్యాక్టివ్ లైసెన్స్ ఉత్పత్తులన స్వాదీనం చేసుకున్నారు. నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నిర్లక్ష్యంతో ఆహార వ్యాపారం చేసే వారిపై చర్యలు తప్పవని పేర్కొన్నారు.



నాసిరకం ఆహార పదార్థలు విక్రయాల జరగకుండా నిరంతరం పర్యవేక్షణ చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ వసతి గృహాలు ప్రైవేటు రెసిడిన్షియల్ పాఠశాలలు బేకరీలు, డెయిరీ ఫుడ్ తయారీదారులు రెస్టారెంట్లు ప్యాకేజ్ ఫుడ్ తయారు దారులు లైసెన్స్ ల కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్ యాక్ట్ 2006 ప్రకారం నాణ్యత ప్రమాణాలు పాటించని ఫుడ్ వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఫుడ్ ఇన్స్పెక్టర్ ధర్మేంధర్ తెలిపారు.

## కెసిఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన వారాల రమేష్



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్‌ను ఎర్రబెల్లి ఫామ్ హౌస్‌లో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వారాల రమేష్ యాదవ్ బుధవారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఆయన పూలమొక్కను అందించి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. అనంతరం స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలు, భవిష్యత్ కార్యచరణ పట్ల మాట్లాడడం జరిగింది.

## ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్య



**ప్రజాపక్షం/తరిగొప్పుల:** ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రంలో జగయ్యపేటలో చోటు చేసుకుంది. ఎస్ఐ అయ్యాల శ్వేత తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన ఆవుల శ్యామ్ అనే వ్యక్తికి వేరే స్త్రీతో అక్రమ సంబంధం ఉన్నదనే ఉద్దేశ్యంతో మానసికంగా జీవితంపై విరక్తి చెందిన ఆవుల కోమల తెల్లవారు జామున ఉదయం 5 గంటలకు తమ ఇంటి పక్కన ఉన్న రేకుల షెడ్డులో ఉరేసుకోగా అదే గ్రామానికి చెందిన పురమని బాలయ్య చుట్టుపక్కల వారి సహాయంతో కిందికి దింపి చూడగా కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతుండగా హాస్పిటల్‌కి తీసుకెళ్లే క్రమంలో చనిపోయిందని తెలిపారు. ఆవుల శ్యామ్ వల్లనే తన కూతురు చనిపోయిందని బత్తుల కొమురయ్య పోలీస్ స్టేషన్‌లో దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదుచేసుకుని దర్యాప్తు జరుపుతున్నామని తెలిపారు.

## వెస్ట్‌జోన్ డిసిపిగా బాధ్యతలు చేపట్టిన రాజమహేంద్రనాయక్



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** వరంగల్ పోలీస్ కమిషనరేట్ వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు వెస్ట్‌జోన్ డీసీపీగా రాజమహేంద్రనాయక్ 2010 గ్రూప్1 అధికారి హోదాలో డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన రాజమహేంద్ర నాయక్ వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో సీసీఎస్ ఏసీపీగాను అలాగే ములుగు, మహబూబాబాద్ డీఎస్పీగా పనిచేసి అదనపు ఎస్పీ పదోన్నతిపై భూపాలపల్లి జిల్లాకు బదిలీపై వెళ్లారు. అక్కడి నుండి ఎస్పీగా పదోన్నతి పొంది కరీంనగర్ జిల్లా ఇంటలిజెన్స్ ఎస్పీగా పనిచేయడం జరిగింది.

## ప్రతీ ఇంటి నుంచి విధిగా చెత్త సేకరణ జరగాలి

### నగర మేయర్ గుండు సుధారాణి

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** బల్దియా పరిధిలో ప్రతీ ఇంటి నుంచి విధిగా చెత్త సేకరణ జరగాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. బల్దియా ప్రధాన కార్యాలయ సమావేశ మందిరంలో సానిటరీ ఇన్‌స్పెక్టర్లతో ఏర్పాటుచేసిన సమావేశంలో కమిషనర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి మేయర్ సమర్థవంతంగా నిర్వహించడానికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. ప్రతీ ఇంటి నుంచి తడి పొడి చెత్తను వేరుగా సేకరించాలని, ఈ ప్రక్రియలో సిబ్బందితోపాటు ప్రజలు భాగస్వామ్యం అందిస్తే సానిటేషన్ ప్రక్రియ ఆశాజనకంగా కొనసాగుతుందన్నారు. అంతర్గత డ్రైవ్‌లు శుభ్రంగా లేవని ఫిర్యాదు వస్తున్నాయని శానిటేషన్ సంబంధ అంశాలపై ఎస్ఐలు దృష్టి సారించాలని, ప్లాస్టిక్ మహమ్మారిని నియంత్రించాల్సినవసరం ఉందని, ఇందు కోసం ప్రత్యేక ప్లాస్టిక్ ఎన్‌ఫోర్స్‌మెంటు బృందాల ద్వారా అరికట్టాలన్నారు. వర్షకాలం నేపథ్యంలో శానిటేషన్ అత్యంత ప్రాధాన్యత అంశమని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఎస్ఐలు బాధ్యతగా విధులు నిర్వహించాలన్నారు. కమిషనర్ మాట్లాడుతూ.. సానిటరీ ఇన్‌స్పెక్టర్లు వారికి కేటాయించిన డివిజన్ల వారీగా ఎంత విస్తీర్ణంలో డ్రైనేజీ ఉంది. ఆ డివిజన్లలో



ఇప్పటి వరకు పూర్తి చేసిన డ్రైన్ క్లీనింగ్ విస్తీర్ణం ఎంత ఆ డివిజన్లలో ఉన్న చెత్త తరలింపు వాహనాలు ఎన్ని సిబ్బంది అటెండెన్స్ స్థితిగతులు కాంపాక్టర్లు, డంపర్ బిన్‌లు, స్వచ్ఛ ఆటోల పనితీరు, రోడ్ క్లీనింగ్ శుభ్రత తదితర అంశాలపై రివ్యూ నిర్వహించిన అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. పారిశుద్ధ్య సిబ్బంది బయోమెట్రిక్ అటెండెన్స్ తీసుకునే ప్రాంతంలో సీసీటీవీ ఫుటేజీ ఉన్న ప్రాంతం ఎంచుకోవాల్సి ఉంటుందని అలాంటి అటెండెన్స్ ప్రాంతాలను మాత్రమే ఎస్ఐలు గుర్తించాలని, అక్రమ డంపింగ్‌ను తొలగించడానికి ప్రత్యేకంగా రెండు మూడు వాహనాలను కేటాయించాలని, సీఎం హెచ్ఓను ఆదేశించారు. ప్రతీ డివిజన్‌లో ఫాగింగ్ కొనసాగే విధానంపై సానిటరీ ఇన్‌స్పెక్టర్లు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి, రవీందర్, ఎలక్ట్రికల్ ఈఈ సంజయ్‌కుమార్, సానిటరీ సూపర్‌వైజర్లు సాంబయ్య, పసునూరి భాస్కర్, నరేందర్, సానిటరీ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలల ఆకస్మిక తనిఖీ

**ప్రజాపక్షం/స్టేషన్ ఘన్‌పూర్:** మండల కేంద్రంలోని పలు ప్రయివేటు యాజమాన్య పాఠశాలలను స్టేషన్ ఘన్‌పూర్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు సంపత్‌తో కలిసి మండల విద్యాశాఖ నోడల్ అధికారి కొమురయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి సంఘ నాయకుల నుంచి మండల పరిధిలో కొన్ని ప్రయివేటు పాఠశాలలపై ఫిర్యాదు రావడం జరిగిందని, డీఈఓ ఆదేశానుసారం మండల పరిధిలోని ప్రయివేటు యాజమాన్య పాఠశాలల పరిధిలో ఎలాంటి పుస్తకాలు, టైలు, బెల్టులు అమ్మకూడదని, స్కూల్ బోర్డుల్లో ఐఐటీ ఫౌండేషన్, కాన్సెప్ట్ స్కూల్ తదితర ఇతర పేర్లను వాడకుండా రిజిస్ట్రేషన్ సమయంలో



ఏదైతే పేరు నమోదుచేయడం జరిగిందో ఆ పేరుతో మాత్రమే స్కూల్ బస్సుల మీద, స్కూల్ బోర్డులపై అవే పేర్లు మాత్రం ఉండాలని సూచించారు. వీటిని అతిక్రమించినట్లయితే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘన్‌పూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు సంపత్, ఎమ్మార్సీ సిబ్బంది గిరి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ

**ప్రజాపక్షం/నర్సంపేట :** నూతన జాతీయ విద్యా విధానం 2020లో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాలను ప్రీ ప్రైమరీ స్కూల్స్‌గా తీర్చిదిద్దటానికి అంగన్‌వాడీ టీచర్స్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని సిడిపిఓ విద్య అన్నారు. నర్సంపేట మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణలో శిక్షణ శిబిరాన్ని సిడిపివో విద్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం సిడిపివో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్ణయంలో భాగంగా నర్సంపేట ప్రాజెక్టు పరిధిలోని టీచర్స్‌ని 9 బ్యాచ్‌లుగా చేసి మూడురోజులు పాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రీస్కూల్ పిల్లలకు యూనిఫామ్, కూడ అందజేయడం జరుగుతుందన్నారు. పూర్తి శిక్షణ పొందిన టీచర్స్‌తో ప్రీస్కూల్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ఎలాంటి ఖర్చు లేకుండా అమ్మ ఒడి లాంటి అంగన్ వాడీ కేంద్రంలో 3 సంవత్సరాల నుండి 5 సంవత్సరాల పిల్లలను నేర్పించాలన్నారు. అనంతరం ప్రియదర్శిని పూర్వ ప్రాథమిక విద్య కరదీపికలను అందజేశారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్ ఝాన్సీ, మంజూల, ట్రైనింగ్‌లో సూపర్ వైజర్ జయరాణి, మాధవి, 36మంది అంగన్‌వాడీ టీచర్స్ పాల్గొన్నారు.



## అనారోగ్యంతో విలేకరి శ్రీనివాస్ మృతి

### నివాళులు అర్పించిన సిపిఐ నాయకులు

**ప్రజాపక్షం/హన్మకొండ ప్రతినిధి :** గత కొంత కాలంగా అనారోగ్యంతో చికిత్స పొందుతున్న ప్రజాపక్షం టౌన్ విలేఖరి అకినెపల్లి శ్రీనివాస్ బుధవారం మృతి చెందారు. కొద్ది నెలలుగా అల్సర్, కాలేయం, ఊపిరి తిత్తుల ఇన్‌ఫెక్షన్ కారణంగా వివిధ ఆసుపత్రుల టలో శ్రీనివాస్ చికిత్స తీసుకుంటున్నారు. హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలోనూ దాదాపు నెల రోజుల పాటు మెరుగైన చికిత్స అందించారు. అనంతరం ఇంటి వద్దనే కొద్ది రోజులుగా విశ్రాంతి తీసుకుంటున్న శ్రీనివాస్‌కు తిరిగి తీవ్ర అస్వస్థత ఏర్పడడంతో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆసుపత్రిలోనే బుధవారం మృతి చెందారు. ఆయన మృతి విషయం తెలుసుకున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, మండల కార్యదర్శి కొట్టెపాక రవి, ప్రజాపక్షం జిల్లా ప్రతినిధి తోట సుధాకర్ హన్మకొండ గుడిబండల్ ప్రాంతానికి చేరుకుని శ్రీనివాస్ మృతదేహంపు పూలమాల ఉంచి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి పది వేల ఆర్థిక సహాయం అందించారు. వారి వెంట జర్నలిస్టులు నవచేతన బుక్ హౌజ్ మేనేజర్ ఎర్ర నాగరాజు, ఎండి ఉస్మాన్ పాషా, తాండూరి గోపి, సోమనర్సయ్య, సంపతి ప్రభాకర్, కనుక రాజు, సాంబయ్య తదితరులు ఉన్నారు.



### శ్రీనివాస్ మృతి పట్ల పలువురి సంతాపం

ప్రజాపక్షం విలేఖరి శ్రీనివాస్ అకస్మిక మృతి పట్ల వరంగల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారపు సదయ్య,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంకనాల సంతోష్,ప్రెస్‌క్లబ్ కోశాధికారి బోల్ల అమర్, ఉపాధ్యక్షులు గోకారపు శ్యామ్ సంతాపం తెలిపారు. అలాగే సిపిఐ రాష్ట్ర నాయకులు టి.వెంకట్రాములు, జిల్లా నాయకులు నేదునూరి రాజమౌళి, ఏఐటియుసి జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు జక్కు రాజు,వేల్పుల సారంగపాణి తదితరులు సంతాపం తెలిపారు.

## మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** నిరుద్యోగుల కోసం రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో హుస్నాబాద్‌లోని తిరుమల గార్డెన్‌లో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్ తెలిపారు. బుధవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులో ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ జాబ్ మేళాలో సుమారు 60కి పైగా ప్రైవేటు కంపనీలు నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించేందుకు ఎంపికలు చేపడతారని అన్నారు. పదవ తరగతి నుండి డిగ్రీ, వృత్తి విద్య కోర్సులు చేసిన విద్యార్థులు అర్హతలను బట్టి ఇంటర్వ్యూలు ద్వారా ఉద్యోగాలు పొందవచ్చని తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులు ఈ సువర్ణ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని కోరారు. మీడియా సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పొన్నాల మురళి, బొల్లంపెల్లి షెడ్రక్, నేతుల మోహన్, పూర్ణచందర్, బొల్లంపెల్లి రాజు, హరికృష్ణ, మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/గీసుకొండ:** మండల కేంద్రానికి చెందిన ఎంపీటీసీ దౌడు కోమల భర్త దౌడు కట్టయ్య(57) అనారోగ్యంతో నగరంలోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో అకాల మృతిచెందగా విషయాన్ని తెలుసుకున్న పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి, ఎంపీటీసీ కోమల, యూత్ నాయకులు దౌడు భరత్‌లను పరామర్శించి వారి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి భీమగాని సౌజన్య, నియోజకవర్గ అధికార ప్రతినిధి చాడ కొమురారెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు వీరగోని రాజ్‌కుమార్, మండలాధ్యక్షుడు తుమ్మనపల్లి శ్రీనివాస్, ఎంపీడీఓ కృష్ణవేణి, సూపరింటెండెంట్ కమలాకర్, ఎంపీఓ ఆడెపు ప్రభాకర్, వేణుప్రసాద్, మాజీ సర్పంచ్ దౌడు బాబు, పాల్గొన్నారు.

## గిరిజన బాలికకు వెంటనే న్యాయం చేయాలి

**ప్రజాపక్షం/ హన్మకొండ టౌన్ :** మియాపూర్ నడిగడ్డతండాలో బానోతు వసంత చిన్నారికి జరిగిన సంఘటనపై వరంగల్ జిల్లా నేషనల్ హ్యూమన్ రైట్స్ ఛైల్డ్ అండ్ ఉమెన్ ఎంపర్‌మెంటు ఆర్గనైజేషన్ సభ్యులు స్పందిస్తూ రాష్ట్రంలో బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అరికట్టాలని మొన్న జరిగిన మరువక ముందే మరొక ఘటన మియాపూర్ నడిగడ్డ తండాలో గిరిజన మైనర్ బాలికను హత్య చేసిన దుండగులను వెంటనే శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఆర్‌సీ డబ్ల్యూఈఓ ఛైర్మన్ ఎండీ మొయినోద్దీన్, స్టేట్ ఉమెన్ వింగ్ అధ్యక్షురాలు ఫరానా సుల్తానా, జిల్లా ఇన్‌ఛార్జి గణిపాక కుమార్, హసన్‌పర్తి మండల ప్రెసిడెంట్ నద్దునూరి బాబు, హన్మకొండ మండల ప్రెసిడెంట్ జంగా రఘువీర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జెడ్‌పిటిసి



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం జెడ్పీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు బొల్లం మణికంఠ (అజయ్) సందర్శించి ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న వైద్యసేవల పట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర కమలహాసన్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంతేగాకుండా ఆసుపత్రికి రోజువారీగా ఎంతమది రోజులు వస్తున్నారు అని రిజిస్టర్ చూడడం జరిగింది. అదేవిధంగా ఆసుపత్రిలో నెలవారీగా డెలివరీల సంఖ్య ఎలా ఉంది అనే దానిపై ఆరా తీయడం జరిగింది. ఆసుపత్రి గర్భిణులకు అందిస్తున్న వైద్యసేవల పట్ల కూడా అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో వైద్య సిబ్బంది అందిస్తున్న సేవల పట్ల జెడ్పీటీసీ సంతృప్తి వ్యక్తం చేస్తూ జిల్లాలోనే రోల్‌మోడల్‌గా మన ఆసుపత్రి ఉండాలని ఆయన సూచించారు.

## సికిల్‌సెల్ ఎనీమియా రహిత సమాజమే లక్ష్యం



**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** సికిల్‌సెల్ ఎనీమియా రహిత సమాజమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామని వెంకటాపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి చీర్ల శ్రీకాంత్ తెలిపారు. ఏజెన్సీలో గిరిజనులను దీనిపై చైతన్యం తీసుకురావాలన్నారు. ప్రధానమంత్రి జన జాతీయ ఆదివాసీ న్యాయ మహా అభియాన్(జన్ మన్)లో భాగంగా బుధవారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2047 నాటికి సికిల్‌సెల్ ఎనీమియాను నిర్మూలించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లక్ష్యంగా నిర్దేశించాయన్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు సికిల్ సెల్ పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ సదానందం, ఏఎన్ఎం సూర్య కాంతమ్మ, ఎల్‌టి కృష్ణ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేరూరు ఎస్ఐగా గుర్రం కృష్ణ ప్రసాద్ గౌడ్



**ప్రజాపక్షం/వాజేడు :** ములుగు జిల్లా వాజేడు మండలం పేరూరు పోలీస్‌స్టేషన్ నూతన ఎస్ఐగా ఏటూరునాగారంలో విధులు నిర్వహిస్తున్న ఉన్న గుర్రం కృష్ణ ప్రసాద్‌ను నియమిస్తూ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ గొర్ల రమేష్ నుండి బుధవారం బాధ్యతలు తీసుకున్నారు. ఇక్కడ నుండి బదలీ అయిన ఎస్ఐ ములుగు విఆర్‌కు బదిలీ అయ్యారు. అనంతరం ఎస్ఐ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ పేరూరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఏజెన్సీలో శాంతి భద్రతలు, ఫ్రెండ్లీ పోలిసింగ్ విధానాన్ని అమలు చేస్తానని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని అన్నారు. బదిలీపై వె ళ్తున్న రమేష్ మాట్లాడుతూ వాజేడు పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహించడానికి సహకరించిన సిబ్బందికి, ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

## నులిపురుగు నిర్మూలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి :** జాతీయ నులి పురుగు నిర్మూలన కార్యక్రమాన్ని జూన్ 20వ తేదిన నిర్వహించడ ంజరుగుతుందని వరంగల్ జిల్లా డిఎంహెచ్‌ఓ వెంకటరమణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వరంగల్ జిల్లాలో ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల పిల్లలకు తప్పనిసరిగా నులుపురుగు నిర్మూలన మాత్రలను వేయించాలన్నారు. జిల్లాలో 1,90,718 మంది పిల్లలు ఉన్నారని, వారందరికి తప్పనిసరిగా మాత్రలు వేయించాలన్నారు. అంగన్‌వాడీ సెంటర్స్, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాత్రలను పంపిణీ చేయడం జరుగుతుందని, ప్రతి ఒక్కరు ఈ మాత్రను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## బండికి స్వాగతం పలికిన బిజెపి నాయకులు



**ప్రజాపక్షం/కొహెడః** శనిగరం స్టేజి వద్ద బండి సంజయ్‌కి బిజెపి నాయకులు ఘనస్వాగతం పలుకుతున్నారు.కేంద్ర హోంశాఖ సహాయమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా కొహెమ మండలం శనిగరం స్టేజి వద్ద కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోకి అడుగు పెడుతున్న సందర్భంలో బండి సంజయ్‌కు సిద్దిపేట బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి మెహన్‌రెడ్డి, కరీంనగర్ బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి క్రిష్ణారెడ్డి, హన్మకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గనికి చెందిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు ఖమ్మం వేంకటేశం స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ప్రభారీ మీసాల చంద్రయ్య, పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు, అసెంబ్లీ ప్రభారీ గుజ్జ సత్యనారాయణరావు, కౌన్సిల్ మెంబర్ లక్కిరెడ్డి తిరుమల, వేణుగోపాల్ రావు, దొడ్డి శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్, మహేందర్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 15లోగా రెండు లక్షల రుణమాఫీ చేయాలి



**ప్రజాపక్షం/కొహెడః** ఆగస్టు 15లోగా రెండు లక్షల రుణమాఫీ చేయాలని కొహెడ సింగిల్ విండో చైర్మన్ పేర్యాల దేవేందర్ రావు అన్నారు.కొహెడ సింగిల్ విండో చైర్మన్ పేర్యాల దేవేందర్ రావు బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి డిసెంబర్ 9న 2లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి చేయాలేదని, ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా మళ్ళీ ఆగస్టు 15లోగా మాఫీ చేస్తామని మాట మార్చారన్నారు.ఆగస్టు 15 సమీపిస్తున్న నేపథ్యంలో రుణమాఫీకి సంబంధించి రేషన్ కార్డులు పాసుబుక్కులకు ప్రభుత్వం లింకు పెడుతుందంటూ రకరకాల ఊహగానాలు వినిపిస్తున్నాయని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి ఎలాంటి షరతులు విధించకుండా, రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా బకాయి పడిన రైతులందరికి 2లక్షల రుణాన్ని బేషరతుగా మాఫీ చేయాలన్నారు.రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ తీసుకుని ముఖ్యమంత్రిని ఒప్పించి రైతు రుణమాఫీకి ప్రభుత్వం ఎలాంటి ఆంక్షలు విధించకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఏక కాలంలో రుణమాఫీ చేసి రైతుల మన్ననలు పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ తిప్పారపు నాగరాజు, తాజా మాజీ ఉప సర్పంచ్ యాద అశోక్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బండ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ తల్లి దేవాలయం వార్షికోత్సంలో ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/ పటాన్‌చెరు :** పటాన్ చెరు డివిజన్ పరిధిలోని బండ్లగూడ ఎస్సీ కాలనీలో గల శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి దేవాలయం వార్షికోత్సవంలో పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యే మైపాల్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్ మాజీ ఎంపిపీ యాదగిరి యాదవ్ ఎస్సీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చంద్రశేఖర్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇష్టా రీతిలో వ్యవసాయశాఖ అధికారులు



**ప్రజాపక్షం/శివ్వంపేట :** రైతన్నలకు దగ్గరుండి మరి సలహాలు, సూచనలు అందించాల్సిన వ్యవసాయాధికారులు మండల కేంద్రమైన శివ్వంపేటలో ఉన్న రైతువేదిక కార్యాలయంలో అందుబాటులో ఉండడం లేదని అన్నదాతలు ఆరోపిస్తున్నారు. మండలంలోని పలు గ్రామాల నుండి గిరిజన తాండల నుండి ఏదో ఒక పని నిమిత్తం కార్యాలయానికి వస్తున్న రైతన్నలకు కనీసం ఏఒక్క అధికారి కనిపించకపోవడంతో చేసేదేమిలేక ఇంటిముఖం పడుతున్నామని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బుధవారం అగ్రికల్చర్ ఆఫీస్ కు వచ్చిన అన్నదాతలకు రైతువేదిక కార్యాలయం తెరిచి ఉండకపోవడంతో ఆదోళన చేపట్టారు. సమయపాలన పాటించని వ్యవసాయశాఖ అధికారులపై జిల్లా ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లనే మండల అధికారులు ఇష్టారీతిలో వ్యవహరిస్తున్నారని అధికారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## విద్యార్థులకు క్రీడా సామాగ్రి పంపిణీ




**ప్రజాపక్షం/సదాశివపేట :** క్రీడా సామాగ్రిని రిటైర్ట్ ఎఈఓ డి అంజయ్య విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ఈ రోజు బడిబాట ఆరవ రోజు ,చివరి రోజు క్రీడా దినోత్సవం సందర్భంగా సదాశిపపేట పట్టణంలోని ప్రభుత్వ నెంబర్ 1 పాఠశాలలో ఘనంగా క్రీడా దినోత్సవం జరుపుకున్నారు. విద్యార్థులందరికి క్రీడా సామాగ్రిని విద్యార్థిని విద్యార్థులకు క్రికెట్ కిట్లు క్యారం బోర్డు లాంటివి అందజేశారు. పాఠశాలలో తప్పని సరిగా ఒక గంట విద్యార్థులకు క్రీడలకు టైం కేటాయించాలన్నారు. ఆటల వల్ల శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసం వస్తుందని ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని అయినప్పటికి పాఠశాలలకు సమాజ భాగస్వామ్యం అందించాలని జిల్లా కోఆర్డినేటర్ సిఎంఓ వెంకటేశం తెలిపారు. బాలురతో పాటు బాలికలకు తప్పని సరిగా ఆటలలో సమయం కేటాయించాలని జిల్లా కో ఆర్డినేటర్ ఏఎమ్ఓ అనురాధ తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి శంకర్, జిసిడిఓ సుప్రియ ,బాలికల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు జయసుదా ప్రభుత్వ నెంబర్ వన్. పాఠశాల ప్రదానోపాధ్యాయురాలు అన్నపూర్ణ ఉపాధ్యాయులు తల్లి దండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ముగిసిన గణపసముద్రం మత్స్యశాఖ ఎన్నికలు

### 83 శాతం పోలింగ్ నమోదు

**ప్రజాపక్షం/ గణపురం :** గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల ఘనపసముద్రం సొసైటీ పాలకవర్గం ఎన్నికలు బుధవారం ముగిసాయి. మొత్తం 778 మంది ఓటర్లు గాను 644 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పాలకవర్గం సొసైటీలో మొత్తం 9 మంది డైరెక్టర్లకు గాను 12 మంది పోటిలో నిలిచారు.ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఎన్నికల ప్రక్రియ నిర్వహించిన అనంతరం 3 గంటలకు ఎన్నికల అధికారులు కౌంటింగ్ ప్రక్రియను చేపట్టారు.ఫలితాలు ప్రకటించిన అనంతరం గెలిచిన 9 మంది డైరెక్టర్లలో ఒకరిని చైర్మన్ గా ఎన్నుకోనున్నారు.

## అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ కార్యక్రమం



**ప్రజాపక్షం/మహాదేవ-పూర్ :** మండలకేంద్రంలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో సిడిపిఓ రాధిక ఆధ్వర్యంలో బుధవారం అంగన్వాడీ టీచర్లకు శిక్షణకార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపిపి రాణీ మాయి,జడ్పిటీసి గుడాల అరుణ ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.అనంతరం నూతన సంవత్సర విద్యావిధానంలో సవరించబడిన సిలబస్‌పై అవగాహన .కల్పించారు.శిక్షణ కార్యక్రమంలో భాగంగా విదార్థులకు సులభతరంగా బోధించడానికి ఆటపాటలతో కూడిన విద్యాబోధనకు, బాల్యారంభ దశ పిల్లల అభివృద్ధిపై కార్నర్,ప్రీ స్కూల్ పద్దతులపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.అనంతరం పూర్వ ప్రాథమిక విద్యా కరదీపిక,ప్రియదర్శిని పుస్తకాలను అందించారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్,అంగన్వాడీ టీచర్లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను కలసిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాల-పల్లి ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన కలెక్టర్ రాజీవ్ శర్మను బుధ వారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మంజూర్ నగర్‌లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్‌లో మర్యాద పూర్వకంగా కలిసి కలెక్టర్ కు ఎమ్మెల్యే పూల మొక్కను అందించి శాలువాతో సన్మానించారు.అనంతరం కలెక్టర్‌తో భూపాలపల్లి పట్టణ అభివృద్ధి ప్రగతి పై పలు అంశాలు సుధీర్ఘంగా చర్చించారు.

## అభివృద్ధి పనుల నిర్వహణ తీరును పరిశీలించిన మేయర్



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** నగరంలో జిడబ్ల్యూఎంసి తరుపున చేపట్టి కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనుల పరిశీలన క్షేత్రస్థాయి పర్యటన కోసం నగరంలో మాల్దీవ్స్ దేశానికి చెందిన కౌన్సిల్ సభ్యుల బృందం పర్యటిస్తున్నారు. బుధవారం కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ(కుడా) సమావేశ మందిరంలో బల్దియాకు చెందిన వివిధ విభాగాల ద్వారా అమలు చేస్తున్న వినూత్న అభివృద్ధి పనుల నిర్వహణ తీరును పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించిన కార్యక్రమానికి నగర మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ అశ్విని తానాజీ వాకడేలు హాజరయ్యారు.

## అనర్హతగా ప్రకటించాలి

(మొదటిపేజీ తరువాయి)

డిమాండ్ చేశారు. కౌన్సిల్‌లో వచ్చిన సమస్యలను బడ్జెట్‌లో పొందుపర్చాలన్నారు. కలెక్టర్, కమిషనర్‌ను కలిసిన వారిలో డిప్యూటీ మేయర్ రిజ్వానా మసూద్, కార్పోరేటర్లు నాగేశ్వర్‌రావు, మారుపల్ల రవి, దిడ్డి కుమారస్వామి, సిద్ధం రాజు, పల్లం పద్మ రవి, బోగి సువర్ణ సురేష్, బొంగు అశోక్‌బాబు, బాబు, రాధికా రెడ్డి, చెన్నోజు మధు, స్వరూపరాణి, దివ్యారాణి, రంజీత్‌రావు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/ఆత్మకూరు** : కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని జాతీయ రహదారి పక్కనే భారీ కేక్ కట్‌చేసి నిరుపేద మహిళతో పాటు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు కేక్ కట్‌చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ రేవూరి జైపాల్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వెల్ల వెంకటేశ్వర్లు, గుండెబోయిన శ్యామ్, హల్వాల రవి, తనుగుల సందీప్, ఎండీ ఖాజీ, బరిపట్ల కిరీటి, బూర రాజేందర్, వడ్డెపల్లి ప్రసాద్, వడ్డెపల్లి వేణు పాల్గొన్నారు.

**హసన్‌పర్తి,భీమారంలో**

భీమారంలో కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్‌లో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 55వ డివిజన్ కార్పోరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు(శ్రీను) హాజరై కేక్ కట్‌చేసి రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు మార్క రాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఆకుల కుమార్, తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఏఐసీసీ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వీసం సురేందర్‌రెడ్డి, మాజీ దేవస్థానం ఛైర్మన్ జన్ను రవీందర్, మాజీ సర్పంచ్ పుల్ల రవీందర్, మేకల ఆనంద్, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గొర్రె కిరణ్‌కుమార్, శీలం పెద్ది రాజు తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/వేలేరు** : కాంగ్రెస్ పార్టీజాతీయనాయకుడు రాహుల్‌గాంధి 54 వజన్మదిన వేడుకలను హనుమకొండ జిల్లా వేలేరు మండలకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖఅధ్యక్షుడు కారం శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈకార్యక్రమానికి ముఖ్యఅథిధిగా ఉమ్మడి ధర్మసాగర్,వేలేరు మండలాల మా జీ జడ్‌పిటిసి కీర్తి వెంకటేశ్వర్లు హాజరై కేక్ కట్‌చేసి పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కారం శ్రీనివాస్‌రెడ్డి,మాజిజడ్‌పిటిసి కీర్తి వెంకటేశ్వర్లు, ఎం పిటిసి సంపత్,యూత్‌మండలఅధ్యక్షుడు గ్రామమాజిఉపసర్పంచ్ ఎండి సద్దాంహుస్సేన్,ఎస్ సెల్ మండలఅధ్యక్షుడు సంపత్,రణధీర్‌రెడ్డి,సలీమాలిక్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ జన్మదిన సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశానుసారం ఆయన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కోడూరి మహాత్మచారి, ఎంపీటీసీ పుష్పబాలకిషన్ గౌడ్, సీనియర్ నాయకులు, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు చెరుకూరి శ్రీనివాస్, టౌన్ ఉపాధ్యక్షులు గంధమల్ల కిష్టయ్య, అవదూత శ్రీను, ఎండీ యూసుఫ్, దాచేపల్లి రాజయ్య, అల్వాల రమేష్, మహిళ టౌన్ అద్యక్షురాలు నీలకృష్ణవేణి మల్లేష్, పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/పాలకుర్తి:** ఏఐసీసీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ 54వ జన్మదిన వేడుకలను బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామిలు మాట్లాడుతూ బావి భారత ప్రధాని రాహుల్ గాంధి అవుతారని వారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కమ్మగాని నాగయ్య, నాయకులు బైరు భార్గవ్, మాదాసు హరీష్, చిలువేరు కృష్ణమూర్తి, కె శ్రీనివాస్, గాదెపాక భాస్కర్, బైకాని ఐలేష్, పోగు శ్రీనివాస్, శ్రీకాంత్, అనిల్, సోమన్న, రవి, కిషన్ నాయక్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ జన్మదిన సందర్భంగా ఆయన జన్మదిన వేడుకలను బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశానుసారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పీసీసీ సభ్యులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో ప్రధాన ప్రతిపక్షం ఏర్పాటుచేయడంలో ఇండియా కూటమి ఏర్పాటుచేసి బాజపా వ్యతిరేక శక్తులను ఒక తాటిమీదకి తీసుకొచ్చి ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాహుల్‌గాంధీ తీవ్రమైన కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సర్వల నరసింగరావు, పట్టణ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి, మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిర కిష్టస్వామి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/మహదేవపూర్** : మండలకేంద్రంలోని శ్రీపాద విగ్రహం వద్ద బుధవారం ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల యువజన అధ్యక్షుడు కట్కం అశోక్ ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షడు కోట రాజబాపు,ఎంపిపి రాణీ బాయి,జడ్పిటీసి గుడాల అరుణ,ఎంపిటీసి ఆకుతోట సుదాకర్,మైనారిటీ మండల అధ్యక్షుడు ఎజాస్,యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎండి నయ్యూమొద్దీన్,సీనియర్ కాంగ్రెస్‌న ఆయకులు గుడాల శ్రీనివాస్,రామారావు, నాయకులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/టేకుమట్ల** : టేకుమట్ల మండల కేంద్రంలో టేకుమట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వైనాల రవిందర్,యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్, మాదం కోంరయ్య,బండి రవిందర్,శాస్త్రాల కిరణ్, కొయ్యల చిరంజీవి,దొంతు శ్రీనివాస్,దాసరి కుమిర్,గజ్జి రమేష్,నూనేటి రమేష తదితరులు పాల్గోన్నారు.



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహూల్ గాంధీ జన్మదిన సందర్భంగా భూపాలపల్లి పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గోని కేక్ కట్ చేసి ఘనంగా వేడేకలు నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు చలూరి మధు,జిల్లా నాయకులు బుర్ర కొమురయ్య,అప్పం కిషన్, కౌన్సిలర్‌లు ముంజాల రవిందర్, దాట్ల శ్రీనివాస్ స్థానిక నాయకులు పాల్గోన్నారు.

**చిట్యాలలో..**

చిట్యాల మండల కేంద్రంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ 54 జన్మదిన వేడుకలు చిట్యాల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్ల కొండ కుమార్,ఆద్వర్యంలో బుధవారం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య ముఖ్య అతిథిగా హజరైనారు.గడ్డం కొమురయ్య,టౌన్ అధ్యక్షుడు లక్ష్మ ణ్ గౌడ్,బుర్ర శ్రీనివాస్ గౌడ్,ఎండి రాజ్ మహ్మద్, గోపగాని శివ,చిలుకల రాయకొమురు, చిలుముల రాజమౌళి, అల్లం రాజు,బుర్ర మల్లేష్ గౌడ్,క్యాతం మార్కండేయ, రంపిస రవిందర్,ఆరెపెల్లి నరసింహ రాములు,శనిగరం మహేష్,ఉయ్యాల రమేష్, గుర్రపు నరసయ్య,సరిగొమ్ముల సదయ్య కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.



**ప్రజాపక్షం/తొర్రూరు** : భారత దేశ రాజకీయాలలో ఆదర్శ నాయకుడు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎంపి రాహుల్ గాంధీ అని కాంగ్రెస్ పార్టీ తొర్రూరు మండల, పట్టణ అధ్యక్షులు సుంచు సంతోష్, సోమ రాజశేఖర్ అన్నారు. బుధవారం ఎంపి రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా తొర్రూరు డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ మంగలపల్లి రామచంద్రయ్య, సురేందర్‌రెడ్డి, నాయకులు కాందాడి అచ్చిరెడ్డి, చిత్తలూరి శ్రీనివాస్, రవీంద్రాచారి, బసనబోయిన రాజేశ్ యాదవ్, బూరుగుల ప్రశాంతి, శీలం హరిత, బసనబోయిన మహేష్ యాదవ్, అనుమాండ్ల నరేందర్ రెడ్డి, శ్రీనివాస్, రాజు, తండా రవి యాదవ్, బిజ్జాల అనిల్, తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/ఖానాపూర్ :** ఏఐసిసి మాజీ అధ్యక్షుడు ఎంపి రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నియోజకవర్గ కన్వీనర్, డిసిసి అధికార ప్రతినిధి తక్కళ్ళపల్లి రవీందర్ రావు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎల్డి శ్రీనివాస్, మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నెక్కొండ :** కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్‌గాంధీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నెక్కొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చారు. ఈ సందర్భంగా టిపిసిసి సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ యావత్ భారతదేశం మొత్తం పాదయాత్ర చేసి పరిపూర్ణమైన పరిపక్వత చెందిన నేతగా నేడు రాహుల్‌గాంధీ ఎదిగారని టిపిసిసి సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి శివకుమార్, నెక్కొండ రామలింగేశ్వర ఆలయ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్, పట్టణ పార్టీ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/బెజ్జంకి :** ఏఐసిసి మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకను మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద బుధవారం కాంగ్రెస్ మండలాధ్యక్షులు ముక్కీస రత్నాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలిసి ఘనంగా నిర్వహించారు.ఈ సంధర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్,నాయకులు చెప్యాల శ్రీనివాస్ గౌడ్,పులి శ్రీనివాస్,అక్కరవేణి పోచయ్య,బండిపల్లి రాజు,చిలువేరు శ్రీనివాస్ రెడ్డి,పులి సంతోష్ గౌడ్,రొడ్డ మల్లేశం,చెట్టి రాజు,బండి వేణు,కుంట హరికృష్ణ,మానాల రవి,మెట్ట నాగరాజు,జెల్ల ప్రభాకర్,మాంకాళి బాబు,మచ్చ కుమార్,పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బచ్చన్నపేట సెంట్రల్ బ్యాంక్‌ను తరలించొద్దు



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండల కేంద్రంలో గత కొన్నేళ్లుగా పలు గ్రామాల ఖాతాదారులకు అందుబాటులో ఉన్న బ్యాంక్‌ను తరలించొద్దని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బ్యాంకు ఎదుట ధర్నా నిర్వహించిన అనంతరం బ్యాంక్ మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నూకల బాల్‌రెడ్డి మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా మండల కేంద్రంలో ఖాతాదారులకు సేవలందిస్తూ వస్తున్న సెంట్రల్ బ్యాంక్‌ను అదే బ్యాంక్‌లో వసతులు పెంచి అందుబాటులో ఉంచాలని, మండల ఖాతాదారులకు దూరంగా బ్యాంక్ ఏర్పాటుచేయడం మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండలస్థాయి నాయకులు బాల్‌రెడ్డి, నిడిగొండ శ్రీనివాస్, గాలికృష్ణ, చెరుకూరి శ్రీనివాస్, జంగిటి నరేష్, ఎద్దు హరీష్, బాలరాజు, బాపురెడ్డి, రాజిరెడ్డి, పిన్నింటి కావ్యశ్రీ రెడ్డి, భాగ్యలక్ష్మి, బుర్ర బాలమణి, కరుణాకర్, రమేష్, ఉపేందర్‌రెడ్డి, బాబు, మహేందర్, లింగం, నరేష్, పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఎస్‌పికి ఇన్చార్జీ ప్రవీణ్ కుమార్ రాజీనామా

**ప్రజాపక్షం/సదాశివపేట :** బుదవారం నాడి బహుజన పార్టీకి సంగారెడ్డి నియోజకవర్గం ఇన్చార్జీ కురుమ ప్రవీణ్ కుమార్ రాజీనామ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో బిఎస్పీ పార్టీ తరపున సంగారెడ్డి నియోజకవర్గం తరపున పోటీ చేయడం జరిగిందన్నారు. పార్టీ విది విధానాలు తనకు నచ్చక పార్టీకి తన అనుచరులతో పాటు తను రాజీనామా చేయడం జరిగిందన్నారు. తన అనుచరులతో వారి యొక్క సలహాల మేరకు తాను ఏపార్టీలో చేరబోతున్నానన్నది అతి త్వరలోనే తెలియజేస్తామన్నారు. తనను ఆదరించి బీస్పీ పార్టీ తనపున సంగారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ ఇచ్చినందుకు గాను బీఎస్పీ పార్టీ అధ్యక్షులు మాయావతికి ధన్యవాదాలు తెలిపారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి

**ప్రజాపక్షం/తొర్రూరు రూరల్** : మండలంలోని గుర్తూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త , పీఎసీఎస్ డైరెక్టర్ మేరుగు ప్రకాశ్ గౌడ్ తండ్రి భద్రయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం పాలకుర్తి మాజీ ఎంఎల్ఎ, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వారి స్వగృహానికి వెళ్ళి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈసందర్భంగా దయాకర్‌రావు మాట్లాడుతూ నియోజకవర్గంలోని పార్టీ కార్యకర్తలను ఆపద సమయంలో ఆదుకుంటానని, వారికి ఎలాంటి సమస్యలను వచ్చినా పరిష్కరించేందుకు సిద్దంగా ఉన్నానన్నారు. కుటుంబ పెద్దను కోల్పోయిన ప్రకాశ్ గౌడ్‌ను పరామర్శించి ఓదార్చారు. ఈకార్యక్రమంలో తొర్రూరు జెడ్‌పిటీసీ మంగలపల్లి శ్రీనివాస్, తొర్రూరు మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు, తదితరులు పాల్గొన్నారు.